చిన్న పిల్లవాడు - హెలెన్ బక్లీ వ్రాసిన కథ

ఒక సారి ఒక చిన్న పిల్లవాడు బడికి వెళ్ళాడు.
అతను చాలా చిన్న పిల్లవాడు.
అదేమో చాలా పెద్ద బడి.
కానీ ఆ చిన్న పిల్లవాడు
అతని తరగతి గదికి, బయట ఉన్న తలుపు నుంచి తిన్నగా నడిచి
లోపలకి వెళ్లవచ్చునని కనుగొన్నప్పుడు
చాలా సంతోషపడ్డాడు.
ఆ బడి అంత పెద్దదిగా
ఇక అనిపించలేదు.

ఒక ఉదయం,
ఆ పిల్లవాడు బడిలో ఉండి కొంత కాలం అయ్యాక,
టీచర్ అంది :
“ఈ రోజు మనం ఒక చిత్రం /బొమ్మ గీయబోతున్నాం.”
“మంచిది” అనుకున్నాడు ఆ చిన్న పిల్లవాడు.
అతనికి చిత్రాలు గీయడం ఇష్టం.
అతను అన్ని రకాలు గీయగలడు:
సింహాలు మరియు పులులు,
కోళ్లు ఇంకా ఆవులూ ,
రైళ్లు మరియు పడవలు -
మరి అతను అతని క్రేయాన్ పెట్టి తీసి
గీయడం ప్రారంభించాడు.

కానీ టీచర్ అంది:
“ఆగు! ఇంకా ప్రారంభించే సమయం కాదు!”
ఆమె అందరూ సిద్ధం అయినట్టు కనిపించేదాకా ఆగింది.
“ఇప్పుడు” అంది టీచర్,
“మనం పువ్వులు గీయబోతున్నాం.”
“మంచిది” అనుకున్నాడు ఆ చిన్న పిల్లవాడు,
అతనికి పువ్వులు గీయడం ఇష్టం.
అతను ఎంతో అందమైనవి గీయనారంభించాడు,
అతని పింక్, ఆరెంజ్ మరియు నీలం క్రేయాన్స్ తో.

కానీ టీచర్ అంది,
“ఆగు! మరి ఎలా గీయాలో నేను చూపిస్తాను.”
ఆమె బ్లాక్ బోర్డు పై ఒక పువ్వు గీసింది.
అది ఎర్రగా, ఆకుపచ్చ కాడతో ఉంది.
“అదిగో” అంది టీచర్
“ఇప్పుడు మీరు ప్రారంభించవచ్చు.”
చిన్న పిల్లవాడు టీచర్ గీసిన పువ్వు చూశాడు.
అప్పుడు తాను గీసిన తన పువ్వును చూసాడు.
అతనికి తన పువ్వే టీచర్ పువ్వు కంటే బావుంది.
కానీ అది అతను చెప్పలేదు.
అతను పేజీ తిప్పి
టీచర్ గీసిన పువ్వులాంటిదే గీశాడు.
అది ఎర్రగా, ఆకుపచ్చ కాడతో ఉంది.

మరొకరోజు,
ఆ చిన్న పిల్లవాడు తలుపు బయటనుంచి తనకు తానే తీసుకున్నప్పుడు,
టీచర్ అంది,
"ఈరోజు మనం బంక మట్టి తో ఏదైనా చేయబోతున్నాము."
"మంచిది" అనుకున్నాడు పిల్లవాడు.
అతనికి బంక మట్టి ఇష్టం.
అతను బంక మట్టితో అన్ని రకాల వస్తువులూ చేయగలడు:
పాములు మరియు మంచుమనుషులు,
ఏనుగులు మరియు ఎలుకలు,
కార్లు మరియు ట్రక్కులూ-
తను తన బంక ఉండని
లాగడం, గిల్లడం మొదలుపెట్టాడు.

కానీ టీచర్ అంది,
"ఆగు! ఎలాగో మరి నేను చూపిస్తాను."
ఆమె అందరికి ఒక లోతైన గిన్నె ఎలా చేయాలో చూపించింది.
"అదిగో" అంది టీచర్
"ఇప్పుడు మీరు మొదలుపెట్టవచ్చు."
ఆ చిన్న పిల్లవాడు గిన్నెను చూసాడు.
తరువాత తానూ చేసిన గిన్నెను చూసాడు.
అతనికి టీచర్ చేసిన గిన్నె కంటే తానూ చేసిన గిన్నే బావుంది.
కానీ అది అతను చెప్పలేదు.
అతను అతని బంకని మళ్లీ పెద్ద ఉండాలా చేసి,
టీచర్ చేసిన గిన్నె లాంటిదే చేసాడు.
అది ఒక లోతైన గిన్నె.
అతి త్వరలోనే
ఆ చిన్న పిల్లవాడు వేచి ఉండడం
ఇంకా చూడడం
మరియు అచ్చం టీచర్ చేసినట్టే చేయడం నేర్చుకున్నాడు.
మరియు అతి త్వరగా
తను ఇకపై ఏ వస్తువూ సొంతంగా చేయలేదు.
అప్పుడు జరిగింది అది.
ఆ చిన్న పిల్లవాడు, అతని కుటుంబం
వేరొక ఇంటికి మారారు,
వేరొక నగరంలో.
మరి ఆ చిన్న పిల్లవాడు
ఇంకొక బడికి వెళ్ళవలసి వచ్చింది.
ఈ బడి ఇదివరకటి బడి కంటే కూడా పెద్దది .
మరియు అతను తన తరగతి గదిలోకి వెళ్ళడానికి
బయట నుంచి తలుపు ఏమి లేదు.
అతను కొన్ని పెద్ద మెట్ల పైకి ఎక్కి
పొడవాటి హాలు గుండా నడిచి
అతని తరగతి గది చేరుకోవాలి.
అతను అక్కడ ఉన్న మొట్టమొదటి రోజే
టీచర్ అంది ,
"ఈ రోజు మనం ఒక చిత్రం/బొమ్మ గీయబోతున్నాం."
"మంచిది" అనుకున్నాడు ఆ చిన్న పిల్లవాడు,

అతను ఏమి చేయాలో చెప్పడం కోసం టీచర్ కోసం వేచి ఉన్నాడు

కానీ టీచర్ ఏమి చెప్పలేదు.
ఆమె కేవలం గది చుట్టూ నడిచింది.
ఆ చిన్న పిల్లవాడి దగ్గరకు వచ్చినప్పుడు
ఆమె అంది “నీకు చిత్రం గీయాలని లేదా?”
“ఉంది” అన్నాడు చిన్న పిల్లవాడు “ఏమి గీయబోతున్నారు?”
“నీవు గీసేంత వరకు నాకు తెలీదు” అంది టీచర్.
“ఎలా వెయ్యను” అడిగాడు చిన్నపిల్లవాడు .
“అదేమిటి, నీకు ఎలా తోస్తే ఆలా” అంది టీచర్.
“మరి ఏ రంగయినానా?” అడిగాడు చిన్నపిల్లవాడు.
“ఏ రంగయినా” అంది టీచర్ “అందరూ అదే చిత్రం గీసి,
అవే రంగులు వేస్తే,
నాకు ఏది ఎవరు వేసారో,
మరియు ఏది ఏమిటో నాకు ఎలా తెలుస్తుంది?”
“నాకు తెలీదు” అని ఆ చిన్న పిల్లవాడు ఒక పువ్వు గీయడం మొదలుపెట్టాడు.
అది ఎర్రగా, ఆకుపచ్చ కాడతో ఉంది.

**************************************************************************************************************

ఈ చిన్న అందమైన కథలో, మన విద్యా విధానంలో అన్ని అంచెలకూ వర్తించే ఎంతో జ్ఞానం ఉంది.

అభ్యాసకుల (లర్నర్స్) సృజనాత్మకత ఏమిటని మనం అనుకుంటున్నామో వారికి చెప్పేవరకు వారు వేచి ఉండాలని మనం ఆశిస్తే, అభ్యాసకులు వారి సృజనాత్మకతను వారే కనుగొనగలరని మనం ఇక ఎలా ఆశించగలం?
అభ్యాసకులు వారి సృజనాత్మకతను వాడవలసిన సవాళ్లకు కూడా, కేవలం ఒక సరైన సమాధానం కోసం మాత్రమే వెతకాలి అని మనం మన బోధన పద్ధతుల ద్వారా వారిని ఒప్పిస్తే, మరియు, కేవలం మనం ముఖ్యం అని పరిగణించే అభ్యసనకే గుర్తింపు ఉంటుందంటే, వారు వారి సృజనను ప్రదర్శిస్తారని ఎలా ఆశించగలం?
వారు అధికారిక (ఫార్మల్) అభ్యాసంలో నిమగ్నమై ఉన్నప్పుడు, వారు నేర్చుకోవడానికి సొంత జీవావరణాలు (ఇకోలజీస్) సృష్టించుకునే అవకాశం ఎన్నటికీ ఇవ్వకపోతే, వారి జీవితంలో సృజనాత్మక సవాళ్ళకి వారు రకరకాల సమాధానాలు వెదుక్కుంటారని, మరియు, వారి సొంత జీవావరణాలు సృష్టించుకుంటారని ఎలా ఆశించగలం?

************************